# INDEPENDENCE DAY






Estd. 1996
**CHAITANYA DEGREE & PG COLLEGE FOR WOMEN**
Affiliated to Andhra University, Chaitanya nagar, Old Gajuwaka, Visakhaptnam-530026.

# AWARENESS ON MAKE IN INDIA

## విదేశీ ఉత్పత్తులను బహిష్కరించాలి

గాజువాక, న్యూస్‌టుడే: దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే విదేశీ ఉత్పత్తులను బహిష్కరించి స్వదేశీ వస్తువులను వినియోగించుకోవాలని ఆర్‌ఎస్ఎస్ జిల్లా ప్రతినిధి జనార్ధన్ స్పష్టం చేశారు. స్వదేశీ జాగరణ్ మంచ్, చైతన్య డిగ్రీ, పీజీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో చైతన్యనగర్‌లో శుక్రవారం ప్రత్యేక సదస్సు జరిగింది. భాజపా నగర కార్యదర్శి సిరసనపల్లి నూకరాజు ఆధ్వర్యంలో తొలుత చైనా ఉత్పత్తుల నిషేధం కోరుతూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనార్ధన్ మాట్లాడుతూ.. అపార మానవవనరుల సామర్థ్యం ఉన్న మన దేశంలో ఇతర దేశాల ఉత్పత్తులను ఆదరించడం మంచిపద్ధతి కాదన్నారు. బాపూజీ స్వదేశీ వస్తువులను వినియోగించాలని ఇచ్చిన పిలుపును ప్రతీ ఒక్కరూ ఆదరించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.చంద్రమహాలక్ష్మి, ఎంఎల్ నర్సింహం, కృష్ణకుమారి, వెంకటరమణ, సిరసపల్లి ప్రకాశ్, గొంతెన నాగేశ్వరరావు, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.




స్వదేశీ జాగరణ్ మంచ్ ర్యాలీలో ఆర్‌ఎస్ఎస్ ప్రతినిధి జనార్ధన్, నూకరాజు, చంద్రమహాలక్ష్మి

14/10/17

# CHAITANYA DEGREE & PG COLLEGE FOR WOMEN

Estd. 1996

Affiliated to Andhra University, Chaitanya nagar, Old Gajuwaka, Visakhaptnam-530026.

## NATIONAL VOTERS DAY



Estd. 1996

**CHAITANYA DEGREE & PG COLLEGE FOR WOMEN**

Affiliated to Andhra University, Chaitanya nagar, Old Gajuwaka, Visakhaptnam-530026.

# REPUBLIC DAY





## FELICITATION TO NCC ALUMNI STUDENT

# వీరనారి స్వాతికి జేజేలు



విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న స్వాతి కుటుంబ సభ్యులు



స్వాతి విజయోత్సాహాన్ని పంచుకుంటున్న ఎన్‌సీసీ విద్యార్థులు

- విశాఖ విమానాశ్రయంలో ఆనందోత్సాహాలు
- దిగ్విజయంగా నేవీ లెఫ్టినెంట్ కమాండర్ స్వాతి ప్రపంచ సంద్ర సాహసయాత్ర
- విశాఖ వాసుల శుభాకాంక్షల వెల్లువ

గోపాలపట్నం (విశాఖపశ్చిమ): ఐఎన్ఎస్ తరణి ద్వారా 254 రోజుల్లో ప్రపంచాన్ని చుట్టిముట్టి విజయవంతంగా దేశానికి చేరుకున్న భారత నావికాదళ లెఫ్టినెంట్ కమాండర్ పాతర్లపల్లి స్వాతికి విశాఖ విమానాశ్రయంలో శనివారం ఘన స్వాగతం లభించింది. కుటుంబ సభ్యుల ఆనంద బాష్పాలు, అభిమానుల విజయోత్సాహ సంబరాలతో సందడి కనిపించింది. గోవా నుంచి ఆమె భువనేశ్వర్ మీదుగా ఎయిరేషియా విమానంలో విశాఖకు చేరుకున్నారు. ఈసందర్భంగా వీరుమామా టీమ్ సీఈవో వీరుమామ ఆధ్వర్యంలో విద్యార్థులు, అభిమానులు, ఆమె తల్లిదండ్రులు, బంధుమిత్రులు పూలమాలలతో ముంచెత్తారు. ఏడాది తర్వాత తన తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులను చూసి స్వాతి ఉద్వేగం ఆపుకోలేకపోయారు. ప్రభుత్వ విప్ గణబాబు ఆమెను స్వాగతించారు. స్వాతి సాహసాలతో విశాఖ చరిత్రను తిరగరాసిందని కొనియాడారు. గాజువాక చైతన్య మహిళా కళాశాల బాలికలు, ఏయూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు జాతీయ పతాకాలతో విజయోత్సాహాన్ని చాటారు. సంద్రయానంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందులు, ఆసక్తికర పరిస్థితులను అందరితో పంచుకున్నారు. లక్ష్యాన్ని సాధించడానికి వెనకాడకుండా తిరిగి వచ్చామని, వెళ్లే సమయంలో ఉత్సాహంగా ఉన్నా తర్వాత కఠిన తరమైన వాతావరణాన్ని చూశామని స్వాతి తన అనుభవాలను వివరించారు.

---

ఈనాడు ఆదివారం జులై 1, 2018



విశాఖ విమానాశ్రయంలో ఎన్‌సీసీ క్యాడెట్లతో స్వాతి

## సాహస వనిత.. స్వాతికి ఘన స్వాగతం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: సాగర యానం ద్వారా ప్రపంచాన్ని చుట్టొచ్చిన విశాఖ వాసి లెఫ్టినెంట్ కమాండర్ పి.స్వాతికి శనివారం విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఉదయం 11.30 గంటలకు ఎయిర్ ఏషియా విమానంలో వచ్చిన ఆమెకు విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు సాదర స్వాగతం పలికారు. పూర్తిగా మహిళా సిబ్బందితో కూడిన 'ఐఎన్ఎస్‌వీ తరుణి' బోటులో 254 రోజుల పాటు, సుమారు 9 వేల కిలో మీటర్ల సముద్రయాత్రను విజయవంతంగా పూర్తి చేయడంపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం స్వాతి మాట్లాడుతూ... తనతో పాటు చదువుకున్న కళాశాల విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు స్వాగతం పలకడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. అయిదుగురు మహిళలతో సాగర యాత్ర సాగించడం మంచి అనుభూతిని మిగిల్చిందని వెల్లడించారు.





ఐఎన్ఎస్ తరణి తెరచాప పడవ ద్వారా మహాసముద్రాల్లో ప్రయాణించి ప్రపంచయానం చేసిన నావికాదళ లెఫ్టినెంట్ కమాండర్ పాతర్లపల్లి స్వాతికి విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే గణబాబు. మెడలో పూలమాల వేసి ఘన స్వాగతం పలుకుతున్న భర్త

# Congratulations

## Hero's welcome

The Hindu 1/7/2018 SUNDAY



Lieutenant Commander Patarlapalli Swathi, one of the six-member all women crew, who circumnavigated the globe in 254 days on board INS Tarani, being welcomed by MLA PGVR Naidu at the Visakhapatnam International Airport on Saturday.